దొంగతనాలు జరిగాయి. దొంగని పట్టుకోవటానికి ముమ్మరంగా అన్వేషణ ప్రారంభించారు. దానా దీనా, మా ఊరులో వుండలేని పరిస్థితి ఏర్పడింది నాకు. మదరాసు బయలుదేరాను. మదరాసులో దొంగతనం చెయ్యకుండా, మర్యాదస్థుడిగా జీవించాలని నిర్ణయించుకున్నాను. నా ఆఫీసు మానెయ్యాలనేది నా ఆలోచన. ఆఫీసు లేకపోతే ఉద్యోగులు ఏం చేస్తారు? ఆనందం వెతుకుతూ రోడ్డుమీద తిరుగుతారు. నేను కూడా అదే పని చేసాను. నెలరోజులు మదరాసులో తిరిగి చూడవలసిన ప్రదేశాలన్ని చూసేసాను. ఒకరోజు 'గజిలి' వీధిలో తిరుగుతున్నప్పుడు, చాలా అందగత్తె అయిన ఒక వెలయాలు కనబడింది. ఒక దుకాణంలో, సామానుల కోసం నిలబడివున్నారు ఆవిడ. సగం నోరు తెరిచి తమలపాకుల మచ్చలతో నిండిన ఎత్తుపళ్ళు బయటకు పెట్టి ఆమె మోము చూస్తూ నిలబడ్డాడు, ఒకడు. ఆ దృశ్యం చూసిన నాకు తమాషా చెయ్యాలని అనిపించింది. దొంగతనం చెయ్యకూడదనే నిర్ణయాన్ని ఒక నిమిషం మర్చిపోయాను. రద్దీలో దూరాను. ఎడం చెయ్యి వాడి పాకెటులో పెట్టాను. ఇలాంటి దొంగతనం చెయ్యాలంటే అర్జునుడిలా సవ్యసాచివై వుండాలి. పాకెట్‌లోని ఒక చిన్న పుస్తకం తీసుకొని జరిగి బయటకు వచ్చాను.

రాత్రి కలలో కనబడింది ప్రియురాలు. హఠాత్తుగా లేచి, చేతివేలు తడిమి చూసాను. ఉంగరం లేదు! చాలాసేపు ఆలోచించాను, ఉంగరం ఎక్కడ పోయి వుంటుందని. చాలా బాధ కలిగింది. ఆ రాత్రి నిద్ర పట్టలేదు.

మరునాడు, తెల్లవారకముందే లేచి, ముందురోజు తిరిగిన రోడ్డులన్నీ తిరిగి చూసాను. కనబడిన కొందరిని ఉంగరం గురించి అడిగాను కూడా. తెల్లవారాక, ముందురోజు వెళ్ళినవారి ఇళ్ళకి వెళ్ళి కనుక్కున్నాను. దొరకలేదు. ఉంగరం కింద పడివుంటుందని, దొరికినవారు సొంతం చేసుకొని వుండవచ్చని అనుకొని పోలీసు స్టేషన్‌కి వెళ్ళి, ఫిర్యాదు చేసాను. పోలీసోళ్ళ చేతికి ఎలాగైనా ఉంగరం రావచ్చు కదా అని అనుకొని చేసాను, ఆ పని.

మరునాడు, మధ్యాహ్నం ఒక పోలీసోడు మా ఇంటికి వచ్చాడు. అతడు కనబడగానే ఉంగరం దొరికివుంటుందని అనిపించింది, నాకు. అతడు ఉంగరం ఇస్తాడని కాసేపు ఎదురుచూసాను. ఇవ్వకపోవటంతో, బహుశ ఏదైనా బహుమతి ఇస్తే కాని ఇవ్వడేమో అని అనుకొని, అయిదు రూపాయిలు ఇచ్చాను. అప్పుడు ఉంగరం తీసాడు. "ఈ ఉంగరం నా చేతికి ఎలా వచ్చిందో తెలుసా" అని అడిగాడు.

నేను స్థంభంలా వుండిపోయాను. నా కళ్ళు తిరిగాయి. కళ్ళు తెరిచి చూసినప్పటికే నా ఒళ్ళంతా తనిఖీ చేసి, బేడీలు వేసి పాకెట్టులో వున్న చిన్న పుస్తకం తీసి, బల్లమీద పెట్టేసారు పోలీసోళ్ళు. ఇలాంటి బుద్ధితక్కువ పని చేసినందుకు, నేను సంపాదించింది, ఆరు నెలల కారాగార శిక్ష, పని. రెండు దెబ్బలు. ఆ శిక్ష ముగించి, ఇదిగో, ఇప్పుడు బయటకు వచ్చాను. చేతకాని నేను, ఇంకా దొంగతనంలో కొనసాగితే, నా, వారసత్వానికి పరువునష్టం. దొంగతనం చెయ్యటం మంచిది కాదని కూడా అందరూ చెప్తున్నారు. అలాగే. ఒకసారి నా వృత్తి మార్చి చూస్తాను. ఇంతవరకు చేసిన పాపాల నుంచి విముక్తి కోసం, పాపం చేసే ఆలోచన ఇక మీద రాకుండా వుండటం కోసం గంగా స్నానం, కాశీ విశ్వనాథ దర్శనం చెయ్యాలి. అప్పట్లో సంధ్యాదీపం పెట్టగానే అమ్మమ్మ చెప్తూ వుండేది.

శ్రుతి స్మృతి భ్యాం విహితా వ్రతాదయః
పునంతి పాపాని లునంతి వాసనాం
అనంత సేవాతు నికృంతతి ద్వయే
విత్ర ప్రభో త్వల్ పురుషా బబాషిరే!"

సంతకం

ఇక్కడక్కురుప్పు

# నిర్లక్ష్యం చేస్తే వ్యాపించే వైరస్

కొందరికి అప్పుడప్పుడు పెదవులపై పొక్కులు వస్తుంటాయి. అలాగే నోటిలో పుళ్ళు అవుతుంటాయి. ఆ సమయంలో విపరీతంగా ఇబ్బంది పడతారు. వీటికి తగిన చికిత్స హోమియో వైద్యవిధానంలో లభిస్తుంది. అయితే వీటికి గల కారణాల్ని తెలుసుకొని చికిత్స చేయడం అవసరం.

పెదవులు, వాటి కొనలు, ఒకోసారి ముక్కు లోపల కూడా వచ్చే పొక్కుల్ని 'కోల్డ్ సోర్స్' అని, జ్వరం కురుపులు అని అంటారు జ్వరం వచ్చి తగ్గిన తరువాత వస్తుంటాయి. వీటిని జ్వరం, కురుపులు అంటారు.

పెదవులపై వచ్చే పొక్కులకి ప్రధానకారణం హెర్పిస్ సింప్లెక్స్ వైరస్ టైప్-1 అనే వైరస్ ఈ కురుపుల్లో ఉండే రసిలో వైరస్ బతికి ఉంటుంది. మనిషి నుంచి మనిషికి ఈ వైరస్ చాలా తేలికగా వ్యాప్తి చెందుతుంది. ముద్దు పెట్టుకోవటం ద్వారా, ఈ కురుపులని తాకిన చేతుల్ని శుభ్రం చేసుకోకపోయినా, ఈ వైరస్ తేలికగా ఇతరులకి వ్యాపిస్తుంది.

ఒక్కసారి ఈ వైరస్ సోకినాక అది ఆ వ్యక్తి చర్మపు నరాల కణాల్లో తిష్ట వేసుకొని పెదవులపై కురుపుల రూపంలో వస్తుంటాయి. వివిధ మానసిక వత్తిడులు, నిరాశా, నిస్పృహలు చెందటం, మనిషి ఎక్కువగా అలసిపోయినపుడు, స్త్రీలకు మెన్సస్ రోజుల్లో సరియైన పోషక ఆహారాన్ని తీసుకోకపోవటం, చాక్‌లెట్స్ వంటి కొన్ని పడని ఆహార పదార్థాలు, ఏమోషనల్‌గా అప్‌సెట్ అయినపుడు, జ్వరం వచ్చినపుడు వస్తుంటాయి.

ఇలాంటి సందర్భాల్లో హెర్పిస్ 'సింప్లెక్స్ వైరస్-1' మేల్కొని పెదాల కురుపులు రావటానికి ప్రేరణ జరుగుతుంది. ఒకసారి ఈ వైరస్ సోకిన తరువాత ఆ వ్యక్తికి ఈ కురుపులు ఎంత తరచుగా వస్తుంటాయనేది చెప్పలేం. కొందరికి మళ్ళీ మళ్ళీ రావచ్చు. మరికొందరికి ఒకసారి వచ్చి ఇంక మళ్ళీ జీవితంలో రాకపోవచ్చు

ఆరోగ్యం

లక్షణాలు: పెదవుల పొక్కులు రావటానికి 24 గంటల ముందు చిమ చిమ మంటూ దురదతో కూడుకున్న సెన్‌సెషన్ ఉంటుంది.

తర్వాత పెదాల మీద ఆయా భాగాల్లో లేక పెదాల అంచుల భాగాల్లో చిన్న చిన్న కురుపులు వస్తాయి. ఈ కురుపులు కాస్త నొప్పినే కలిగిస్తాయి.

తర్వాత కొద్ది రోజులకు బుడిపెల పైభాగాన పసుపు రంగులో చీము పొరలాంటిది ఏర్పడుతుంది. ఈ పొర ఏర్పడ్డాక నొప్పి కొంత తగ్గుతుంది.

నోటిపుళ్ళు వచ్చినవారికి హోమియో వైద్యంలో మంచి మందులున్నాయి. అల్లోపతి వైద్యంలో బి-కాంప్లెక్స్ మందులు ఇచ్చినా తగ్గకపోతే హోమియోపతిలో శాశ్వత నివారణోపాయం వుంది.

**హోమియో వైద్యంలో ఎక్కువగా ఉపయోగించే మందులు:** హెపార్ సల్ఫర్ 200, సల్ఫర్ 200, ఆర్సనిక 200, గ్రాఫటిస్ 200, బెల్లడోనా 200, నక్సవామికా 200, కోలోసింత్ 200- వంటివి.

- డా॥ దండెపు బస్వానందం